## పాఠశాల పరిశీలన

- గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం
- 'నమస్తే' కథనానికి స్పందన

పాఠశాలను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి కిశోర్

సారంగాపూర్, జూన్ 18 : 'బడిని బతికించండి' అనే శీర్షిక బుధవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి మండల విద్యాధికారి స్పందించారు. బుధవారం మండలంలోని లచ్చక్కపేటలో మండల విద్యాధికారి కిశోర్ మూతపడిన పాఠశాలను సందర్శించి, వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో సమావేశమై పాఠశాల పునః ప్రారంభంపై చర్చించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గతేడాది ఒకరిద్దరు విద్యార్థులు ఉండడం, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో విద్యార్థులు రాక పాఠశాల మూతపడింది. గ్రామంలోని విద్యార్థులు జగిత్యాల, సమీపంలోని పొరండ్ల, నాగునూర్ గ్రామాల్లోని పాఠశాలకు వెళ్తుండడంతో విద్యార్థులు గ్రామంలోని పాఠశాలకు ఎవరూ రావడం లేదు. ఈ విషయమై మండల విద్యాధికారి కిశోర్ మాట్లాడుతూ, గ్రామస్తులు సహకరించి విద్యార్థులను పాఠశాలకు పంపిస్తే ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ వేసి పాఠశాలను యాథావిధిగా నడిపిస్తామని గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందించాలన్నారు. పాఠశాలకు విద్యార్థులను పంపించాలని డిప్యూటేషన్‌పై ఒక ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాలను ప్రారంభం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణ రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అమ్మబడును**
స్కూల్ ఫర్నీచర్ అమ్మబడును
1. డబుల్ కాట్స్
2. క్లాస్ ఫర్నీచర్
3. Desks
Contact: VINOD RAO
98855 92211

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★Javvaji Haneesh Goud, S/o Javvaji Prashanth H.No. 5-10 R/o Dharmaram Konaraopet mandal, Rajanna Sircilla Dist. My Son name is changing from Javvaji Haneesh Goud to Javvaji Haneesh Rudra.
NTK-0000

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అధోగతి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- 18 నెలల పాలనలో నయాపైసా అభివృద్ధి జరుగలేదు

కోరుట్ల : కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, జూన్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ అధోగతి పాలైందని, సీఎం రేవంత్ రెడ్డి అసమర్థపాలనతో రాష్ట్రానికి పెట్టుబడులు నిలిచిపోయాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనతో రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిన తెలంగాణ ప్రస్తుతం ఆదాయ మార్గాలు లేక పాలన కుంటుపడిపోయిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసమే రైతు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. రెండుసార్లు రైతులకు రైతుబంధు ఎగ్గొట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. లేనిపోని పథకాలు అమలు చేస్తామని ప్రజలను ఆగం చేస్తూ ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు కొత్త నాటకానికి తెరతీశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ బూటకాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకటరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డీ రాజేశ్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు పహీం, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

**ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లోతట్టు, ముంపు, వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు వరద నివారణ పనులు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, విద్యుత్, మున్సిపల్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

**వినోద్ కుటుంబానికి అండగా ఉంటా..**

పట్టణంలోని మెట్‌పల్లి రోడ్డులో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన అల్వాల వినోద్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల బరోసానిచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వినోద్ తమ్ముడు నితిన్ హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతుండగా అక్కడి డాక్టర్లతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నితిన్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, ఫహీం, చిత్తరి ఆనంద్, అతిక్, గంగాధర్, రాజేశం తదితరులున్నారు.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

మెట్‌పల్లిటౌన్, జూన్ 18 : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు రూ. 10, 05,000 విలువైన గల చెక్కులను పంపిణీ చేశారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

మెట్‌పల్లిటౌన్, జూన్ 18: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డిప్యూటీ ఈఈ నాగేశ్వర్‌రావు, టీపీవో రాజేంద్రప్రసాద్, ఆర్వో మీర్జా అజ్మతుల్లాబేగ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, టీఎంసీ శివ పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేయాలి

జగిత్యాల, జూన్ 18 : జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ కోరారు. బుధవారం సీఐటీయూ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ ఇందూరి సులోచన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్మికుల మెడకు ఉరితాడు లాంటి లేబర్ కోడ్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, నాయకులు వెంకటాచారి, శేఖర్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

ధర్మపురి: పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

మేడిపల్లి/ ధర్మపురి, జూన్18: బీఆర్ఎస్ నాయకుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, విష యం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, నాయకులు సౌళ్ల భీమయ్య, అయ్యోరి రాజేశ్, ఇందారపు రామన్న, వొడ్నాల మల్లేశం, అయ్యోరి వేణు, యూనుస్, బండారి అశోక్, అక్కనపల్లి సురేందర్ తదితరులున్నారు.. అలాగే మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జగిత్యాల మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సురేందర్‌రావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెంగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటరమణారావు, పురుషోత్తంరావు, సాయికుమార్, సంపత్ ఉన్నారు.

**విద్యార్థుల ఎంపిక ..**

రాయికల్, జూన్ 18 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లకు సెలెక్షన్స్ నిర్వహించినట్లు మండల విద్యాధికారి రాఘవులు బుధవారం తెలిపారు. దీనిలో భాగంగా ఎత్తు, బరువు, జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్లు, 30 మీటర్ల రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిటీ టెస్ట్, షటిల్ నందు సెలెక్షన్స్ నిర్వహించారు. దీనిలో సెలెక్ట్ అయిన విద్యార్థులు ఈ నెల 26న జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించే జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొంటారన్నారు. ఉపాధ్యాయులు పొన్నం రమేశ్, రాజశేఖర్, పీడీలు క్రిష్ణ ప్రసాద్, గంగాధర్, రాజగోపాల్, సుజాత, రమేశ్ పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి : కలెక్టర్

దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

మేడిపల్లి, జూన్ 18 : పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మండల కేంద్రం కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విషయాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్‌రెడ్డి, డీఈవో రాము, తహసీల్దార్ మునీందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మండలంలోని కట్లకుంట గ్రామంలో జరుగుతున్న భూ భార తి రెవెన్యూ సదస్సును బుధవారం ఆయన ప రిశీలించారు. అనంతరం కట్లకుంట గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్‌రెడ్డి, తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో పద్మావతి పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో సిబ్బందికి మొబైల్ నంబర్లు అందజేత

మేడిపల్లి, జూన్ 18 : ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలోని ట్రాన్స్‌కో సిబ్బందికి మొబైల్ నంబర్‌ను అందజేసినట్లు కోరుట్ల ఏడీఈ బొప్పరాతి రఘుపతి బుధవారం తెలిపారు. మేడిపల్లి ఏఈ 8712486405, మన్నెగూడెం ఏఈ 8712486393, అంబారిపేట ఏఈ 8712486372, కథలాపూర్ ఏఈ 8712486381, మేడిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ 8712486401, రంగాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ 8712486396, వల్లంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ 8712486403, కట్లకుంట విద్యుత్ సబ్‌స్టేషన్ 8712486395, మేడిపల్లి, కట్లకుంట, పోరుమల్ల, గూండ్లపల్లి, తొంబర్‌రావుపేట గ్రామాల లైన్‌మేన్ రాజేశం 8712486400, వల్లంపల్లి, దమ్మన్నపేట, మాచాపూర్, కల్వకోట గ్రామాల లైన్‌మేన్ రాందాస్ 8712486404, కొండాపూర్, రంగాపూర్, కాచారం, విలాయతాబాద్ గ్రామాల లైన్‌మేన్ నవీన్‌కుమార్ 8712486 398, లైన్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు 8712486399, అసిస్టెంట్ ఇంజినీర్ అర్జున్ 8712486405లను విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరుట్ల ఏడీఈ బొప్పరాతి రఘుపతి తెలిపారు.

మాట్లాడుతున్న మదన్‌మోహన్

## పారిశుధ్య పనులు చేపట్టాలి

కోరుట్ల రూరల్, జూన్ 18 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులను చేపట్టాలని పంచాయతీ అధికారి మదన్‌మోహన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ, పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి నాణ్యతతో చేపట్టాలని, కూలీలకు గరిష్ట వేతనం పొందేలా పని కల్పించాలన్నారు. ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఏపీవో మమత, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి

జగిత్యాల టౌన్, జూన్ 18 : జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఝాన్సీ లక్ష్మీబాయి శత్రువులను గడగడలాడించిన వీరనారి అని, నేటి తరానికి ఆమె స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, నారెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్‌రెడ్డి, బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో పూజలు

మల్యాల, జూన్ 18 : కొండగట్టు అంజన్న సన్నిధానంలో బుధవారం జేష్ఠ్యమాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాకార మండపంలో 108 కళాశాలతో అర్చకులు, వేద పండితులు జేష్ఠ్యాభిషేకం నిర్వహించారు. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణలో దీపారాధన చేపట్టారు. ఆలయ ఈవో శ్రీకాంతరావు, ఆలయ పర్యవేక్షకుడు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న అర్చకులు

## నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేసుకోవాలి

పెగడపల్లి: జూన్ 18: ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టుకోవాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఏఎంసీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు చాట్ల భాస్కర్, లింగంపల్లి మహేష్, నాయకులు చాట్ల ప్రశాంత్, లింగంపల్లి సత్తయ్య, శంశీధర్‌రావు, ఎల్లయ్య, ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి ఉన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

రాయికల్, జూన్ 18 : రాయికల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా న్యాయవాది కొత్తపెల్లి రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బొడగం అంజిరెడ్డి, కోశాధికారిగా బెక్కం తిరుపతి ఎన్నికయ్యారని ఎన్నికల పరిశీలకుడు బత్తిని భూమయ్య, మ్యాకల రమేశ్ పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేశ్, కోశాధికారి కట్ల నర్సయ్య, క్లబ్ సభ్యుడు కాటిపెల్లి రాంరెడ్డి, గంప ఆనందం, దాసరి గంగాధర్, ఎద్దండి దివాకర్, కొమ్ముల ఆదిరెడ్డి, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, వాసం ప్రసాద్, రాంప్రసాద్, వెంకట్ రెడ్డి, నవీన్, శ్రీనివాస్, శివప్రసాద్, సుధవేణి మురళి, గంట్యాల ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

సుధాకర్ (ఫైల్)

వెల్గటూర్, జూన్ 18 : మండలంలోని చెర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సుధాకర్ (28) అప్పుల బాధతో బుధవారం ఉదయం ఇంట్లో ప్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకునే ప్ర యత్నం చేయగా, గమనించిన కుటుంబసభ్యులు జగిత్యాల దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. అదే గ్రామానికి చెందిన అపూర్వను గత ఏప్రిల్ 12న వివాహం చేసుకున్నాడు. వివాహానికి ముందు చేసిన అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని బాధతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## వయోవృద్ధుల కేసుల పరిష్కారానికి టాస్కా కృషి

కోరుట్ల, జూన్ 18: వయోవృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను విస్మరిస్తే చట్ట ప్రకారం మూడు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. అనంతరం వయో వృద్ధులను ఆయన సన్మానించారు. సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారాం పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలి

సారంగాపూర్, జూన్ 18 : విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతి రోజూ కళాశాలలకు హాజరుకావాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు. కళాశాల అధ్యాపకులు శ్రీధర్, రాజు, రాజేందర్, వెంకటేశ్వర్లు, సుజాత, సౌజన్య, సంపత్ రావు, జ్యోతిక, లైబ్రేరియన్ గంగరాజు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

మల్యాల, జూన్ 18 : మండలంలోని తాటిపల్లి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కమ్ జూనియర్ కళాశాలలో మండలస్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి జయసింహారావు ప్రారంభించారు. ఈ క్రమంలోనే మండల స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని గుర్తించి, జిల్లా స్థాయిలో ఈ నెల 26న జరిగే పోటీలకు పంపనున్నట్లు ఎంఈవో జయసింహారావు తెలిపారు. ప్రిన్సిపాల్ మానస, పీఈటీ టీచర్లు విశ్వప్రసాద్ తదితరులు ఉన్నారు.

## క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

కథలాపూర్, జూన్ 18 : కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో మండలస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు బుధవారం నిర్వహించారు. దీనిలో వివిధ పాఠశాలలకు చెందిన 11 మంది విద్యార్థులు ప్రతిభ చూపడంతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రామసభలు

పెగడపల్లి/కొడిమ్యాల/కథలాపూర్, జూన్ 18: చింతకుంట, భూషణరావుపేట గ్రామాల్లో 'భూ భారతి'పై బుధవారం గ్రామసభలు నిర్వహించారు. భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులు ప్రజలకు వివరించారు. చింతకుంటలో 33 మంది రైతులు, భూషణరావుపేటలో 22 మంది రైతులు వివిధ భూమి సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలంలోని నాచుపల్లిలో భూ భారతి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 146 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. పెగడపల్లి మండలంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులకు రైతులు భూ సమస్యలకు సంబంధించి మొత్తం 1552 దఖాస్తులు సమర్పించినట్లు తహసీల్దార్ రవీందర్ తెలిపారు.

## పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

కొడిమ్యాల, జూన్ 17 : పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి సూచించారు. మండలంలోని నాచుపల్లి గ్రామంలో, 'అమ్మ బాట అంగన్‌వాడీ బాట' నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందించనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు అరుంధతి, వసంత, సుమలత, కల్పణ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్

జగిత్యాల టౌన్, జూన్ 18 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2022-24 సంవత్సరంలో మిట్టపెల్లి గణేశ్ ఇంటర్ పూర్తి చేసుకొని ఇంటర్నేషనల్ కోస్టల్ గార్డ్‌గా ఉద్యోగం పొందిన మిట్టపెల్లి గణేశ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డీ నాగభూషణం శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగభూషణం మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణేశ్ ఇంటర్ పూర్తి చేసుకొని ఇంటర్నేషనల్ కోస్టల్ గార్డ్‌గా ఉద్యోగం పొందడం అభినందనీయమన్నారు. గణేశ్‌మొదట ఇరాన్‌లోని పోర్ట్‌లో కోస్టల్ గార్డ్‌గా విధుల్లో చేరి సుమారు 4 నెలల పాటు విధులు నిర్వహించి, ఇటీవలే గుజరాత్ పోర్ట్‌కు బదిలీపై వచ్చిన గణేశ్ తను చదువుకున్న కళాశాలను మరిచిపోకుండా బుధవారం కళాశాలకు వచ్చి అధ్యాపకులను కలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం

మారుతీనగర్, జూన్ 18 : మెట్‌పల్లి పట్టణంలోని స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీ మహేశ్, ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారిగా మల్యాల శేఖర్, సహాయ కార్యదర్శిగా కలిగోట లక్ష్మణ్ ఎన్నికయ్యారు. వారి ఎన్నికపై పలువురు సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు

చిత్రలేఖన పోటీలో పాల్గొన్న విద్యార్థులు గీసిన చిత్రాలు

కోరుట్ల, జూన్ 18: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఒక మార్పు, అభివృద్ధికి మలుపు 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, తడిపొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరిస్తూ గీసి చిత్రాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, ఉపాధ్యాయులు, వర్క్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్, లింగమూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

మల్లాపూర్, జూన్ 18: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు బుధవారం భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, నాయకులు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నల్ల రాజన్న, సిరిపురం రవీందర్, నల్ల బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్పించిన మాజీ సర్పంచ్

కోరుట్ల రూరల్, జూన్ 18 : మండలంలోని నాగులపేట గ్రామంలోని మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చేర్పించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అనంతరం యూసుఫ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తుక్కారాంగౌడ్, నాయకులు గుగ్గిల్ల సురేశ్ గౌడ్, లవంగ సాగర్, జానీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి రోడ్డులో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి

కోరుట్ల, జూన్ 18: పట్టణంలోని మెట్‌పల్లి రోడ్డు జాతీయ రహదారిలో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు బుధవారం బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు నంబర్ 7, 23 వార్డుల పరిధిలోని జాతీయ రహదారికి 200 ఫీట్ల రోడ్డు కోరుట్ల మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఇరువైపులా రోడ్డు మధ్యలో నుంచి 100 ఫీట్లు ఉండేలా మార్కింగ్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రోడ్డును ఆనుకొని రహదారికి ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను తొలగించాలని కోరారు. ఇటీవల గణపతి విగ్రహ తయారీ కేంద్రం వద్ద విద్యుత్ ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకొని రహదారి విస్తరణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, నాయకులు బాబా, ఆనంద్, గెల్లె గంగాధర్, ఉన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

జగిత్యాల, జూన్ 18 : విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరు కాగా, ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాల్మీకి ఆవాస ప్రధాన కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు, కమిటీ సభ్యులు అశోక్ రావు, బెజ్జంకి సంపూర్ణ చారి, ఎలగందుల కైలాసం, గౌరిశెట్టి హరీశ్, శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి

ధర్మపురి, జూన్18 : పట్టణంలో ఇంటి పన్నులు నాలుగైదింతల వరకు పెంచడంతో ప్రజలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌కు పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, మాజీ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నాయకులు అయ్యోరి రాజేశ్‌కుమార్, వొడ్నాల మల్లేశం, ఎల్లాగౌడ్, బండారి అశోక్, చుక్క రవి, కార్తీక్, నర్సయ్య, వేణు, సాంభమూర్తి, యూనుస్, ఆసిఫ్ తదితరులున్నారు..

## నోట్ బుక్కుల పంపిణీ

కొడిమ్యాల, జూన్ 18 : మండలంలోని కొడిమ్యాల, సంద్రల్లపల్లి, తిర్మలాపూర్, నాచుపల్లి, గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులను కొండగట్టు గిరిప్రదక్షణ టీం సభ్యులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిప్రదర్శన వ్యవస్థాపకుడు, అర్చకుడు సురేశ్ అత్మారామ్ మహరాజ్ సూచనల మేరకు.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పైడిపల్లి సతీశ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

**పాఠ్య పుస్తకాల పంపిణీ**

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యానందిస్తున్నట్లు చెప్పారు. అధ్యాపకులు ఉన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

వెల్గటూర్, జూన్ 18 : మండలంలోని పాశిగామ ప్రాథమిక పాఠశాల, కిషన్ రావు పేట లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యలభిస్తుందని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న, నీలం సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సత్యవతి పాల్గొన్నారు.